


ఆదివారం 11-1-2026 | పేజీలు : 10

## చెంది సబ్ స్టేషన్ పరిధిలో రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత



శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 10: శివ్వంపేట మండల పరిధిలోని 33/11 కే.వి చండీ సబ్ స్టేషన్ల పరిధిలో రేపు (11-01-2026) ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలో అత్యవసర మరమ్మత్తులు,నిర్వహణ పనులు చేపట్టనున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.ఈ సమయంలో శివ్వంపేట సెక్షన్ పరిధిలోని పలు గ్రామాలు,కాలనీలకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. మరమ్మత్తుల పనులను వేగంగా పూర్తి చేసి,నిర్ణీత సమయానికి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయాన్ని గమనించి ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని,శాఖకు సహకరించాలని శివ్వంపేట సెక్షన్ ఏ.డి.ఈ శ్రీనివాస్,సెక్షన్ టీజీ ఎస్పీడీసీఎల్,కోరారు.

# మైనంపల్లికి జననిరాజనం



3లో

### అట్టహాసంగా కోర్వి పల్లిలో మైనంపల్లి జన్మదిన వేడుకలు

### నా గొంతులో ప్రాణం ఉన్నంత వరకు ప్రజాసేవకే అంకితం

నా గొంతులో ప్రాణం ఉన్నంతవరకు నా జీవితం ప్రజా సేవకే అంకితం అని మెదక్ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర నాయకులు మైనంపల్లి హన్మంతరావు స్పష్టం చేశారు. శనివారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు 60వ జన్మదినం సందర్బంగా అయన స్వగ్రామయినా కోర్వి పల్లి లో జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగింది.



## క్యాట్ పరీక్షలు మేధస్సును మేల్కొలిపే విజ్ఞాన వేదిక

### శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో నిర్వహించిన క్యాట్ లెవల్ -2 పరీక్షల ఫలితాలు ఘనంగా వెలువడ్డాయి. విద్యార్థుల అద్భుత ప్రతిభకు నగదు బహుమతి

తూప్రాన్‌లోని శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో నిర్వహించిన క్యాట్ లెవల్--2 పరీక్షల ఫలితాలు ఘనంగా వెలువడ్డాయి. ఈ పరీక్షలో పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు సంపాదించి, అత్యుత్తమ ఫలితాలు సాధించారు.విద్యార్థుల అద్భుత ప్రతిభను గుర్తించి క్యాట్ సంస్థ తరపున రూ.20,000/- నగదు బహుమతి అందజేయడం జరిగింది. ఇది విద్యార్థుల కృషి, క్రమశిక్షణకు లభించిన గొప్ప గౌరవంగా నిలిచింది. ఇక ఈ పరీక్షలో ప్రతిభ చూపిన 136 మంది విద్యార్థులకు మెడల్స్ ఄ మెరిట్ సర్టిఫికెట్లు అందించి ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో కొంపల్లి జోన్ ఏటీఎం జి.వి. రమణ రావు,జోనల్ ప్రిన్సిపల్ రామకృష్ణ, జోనల్ కోఆర్డినేటర్ రవి, అసోసియేట్ కోఆర్డినేటర్ సోమేష్ పాల్గొని విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ మాట్లాడుతూ క్యాట్ పరీక్షలు విద్యార్థుల్లో అవగాహనతో పాటు విశ్లేషణాత్మక ఆలోచన శక్తిని పెంచుతాయన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డీన్ అశోక్ రెడ్డి,ఐ-కాన్ ఇన్‌చార్జ్ రాజేష్ రెడ్డి,సీ బ్యాచ్ ఇన్‌చార్జ్ రమేష్ గౌడ్,ఒలంపియాడ్ ఇన్‌చార్జ్ నందిని, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తూప్రాన్ ప్రజా జ్యోతి జనవరి 10

# ఎస్సీ, ఎస్టీల సమస్యలు తప్పకుండా పరిష్కరిస్తాం

## శ్రీ తునికి నల్ల పోచమ్మకు ప్రత్యేక పూజలు
## రోడ్డు భద్రత ప్రమాణాలు అందరూ పాటించాలి
## రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య





కౌడిపల్లి, జనవరి (ప్రజా జ్యోతి): ఎస్సీ, ఎస్టీల సమస్యలను పరిష్కరిస్తామని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హామీ ఇచ్చారు. శనివారం కౌడిపల్లి మండల పరిధిలోని తునికి గ్రామంలోని శ్రీ నల్ల పోచమ్మ ఆలయ ప్రాంగణంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు దళిత రత్న కల్లూరి సంజీవ్ మిత్రబృందం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన ఎస్సీ, ఎస్టీ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చైర్మన్ బక్కి వెంకటయ్యకు నల్ల పోచమ్మ ఆలయ ఈవో రంగారావు, పూజారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందజేశారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించిన తరువాత ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మినీ ఫంక్షన్ హాల్లో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎస్సీ, ఎస్టీ వర్గాల నుంచి నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ పదవి అత్యంత కీలకమైనదని, అది ముళ్ల కిరీటంలాంటిదని అన్నారు. ప్రజా సేవ ద్వారానే నిజమైన గుర్తింపు లభిస్తుందన్నారు. గత రెండేళ్లుగా నిధుల కొరత కారణంగా గ్రామపంచాయతీలు వెనుకబడ్డాయని, బకాయిలుగా ఉన్న బిల్లులు త్వరలోనే విడుదల అవుతాయని తెలిపారు. గ్రామపంచాయతీల్లో పనిచేసే వారిలో సుమారు 90 శాతం మంది ఎస్సీ, ఎస్టీలేనని, వారికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల్లో గెలుపొందిన ప్రజా ప్రతినిధులు ఓడిన అభ్యర్థులను కూడా గౌరవిస్తూ, ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు. సర్పంచులు గ్రామాభివృద్ధిలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా వచ్చే సీసీ రోడ్లతో పాటు, అంగన్వాడీ భవనాలు, మహిళా సమాఖ్య భవనాలు, పాఠశాలలకు ప్రహరీ గోడలు, వాష్‌రూములు, గ్రామ గోదాములు, కూరగాయల మార్కెట్ల నిర్మాణానికి నిధులు పొందే అవకాశం ఉందని తెలిపారు. ఇందుకు సంబంధించి గ్రామపంచాయతీలో తీర్మానం చేసి ఎంపీడీవోలకు పంపించాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం వల్లే ఎస్సీ, ఎస్టీలకు రాజకీయంగా తగిన ప్రాధాన్యత లభించిందని గుర్తు చేశారు. తాను కూడా గ్రామ సర్పంచిగా పనిచేసి గ్రామాభివృద్ధికి కృషి చేసినందువల్లే నేటికీ తన సతీమణి ఏకగ్రీవంగా సర్పంచిగా ఎన్నికయ్యారని తెలిపారు. ఓటు హక్కు ద్వారా ప్రజాస్వామ్యంలో ఎస్సీ, ఎస్టీలకు గౌరవం పెరిగిందన్నారు. సర్పంచులు తమ గ్రామాల్లో ఉత్తమ సేవలు అందించి ఉత్తమ సర్పంచులుగా అవార్డులు పొందాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఎస్సీ, ఎస్టీ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలని తాను దేవుడిని కోరుకుంటున్నానన్నారు. సర్పంచులు, ఉప సర్పంచులకు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తనకు ఫోన్ చేస్తే వెంటనే స్పందిస్తానని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మురళి ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. కార్యక్రమంలో చైర్మన్ బక్కి వెంకటయ్యను వివిధ సంఘాల నేతలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి తహసిల్దార్ కృష్ణ, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు ఊరట్ల శివ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్, అంబేద్కర్ జిల్లా నాయకులు తంబళ్ల బిక్షపతి, పంబల రామచందర్, ఆకుల యాదగిరి, గోవు యాదగిరి, తాళ్ల ఆనంద్ కుమార్, సర్పంచులు కుమార్, కుత్బుద్దీన్, ఆకుల కొమరయ్యతో పాటు నర్సాపూర్ నియోజకవర్గానికి చెందిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా సింగి రాంరెడ్డి..

మనోహరాబాద్, జనవరి 10 ( ప్రజా జ్యోతి) ఉపసర్పంచుల హక్కులను కాపాడేందుకు సంఘం తరపున కృషి చేస్తానని రాష్ట్ర ఉప సర్పంచుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు లావుద్య రాములు నాయక్ అన్నారు. శనివారం,మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లి గ్రామ ఉప సర్పంచి సింగి రాంరెడ్డిని నియామక పత్రం ఆయన అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉపసర్పంచుల పాత్ర కీలకం అని అన్నారు. గ్రామాల అభివృద్ధికి పాలక వర్గంతో కలిసి కట్టుగా కృషి చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ఉపసర్పంచుల తరఫున నిలబడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచుల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షులు రేణుకుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చైనా మాంజా ఉపయోగిస్తే చట్ట ప్రకారం చర్యలు.. కల్హేర్ ఎస్సై రవి గౌడ్

### ద్విచక్ర వాహనదారులు పాదచారులు గాలిపటములు ఎగిరే ప్రాంతాలలో జాగ్రత్తగా వహించవలెను.

కల్హే ర్. 10. జనవరి ప్రజా జ్యోతి. సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ పరిసర గ్రామ యువతి యువకులకు సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలుపుతూ కల్హే ర్. సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రవి గౌడ్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు గాలి పటాల తో పాటు పక్షులను ఎగరనిద్దామని చైనా మాంజా తో తలెత్తే అనర్థాల పై అందరికి అవగాహన కలిగి ఉండాలి . గాలి పటాలు ఎగరడం కోసం వినియోగించే గాంజా పూత పూసిన నైలాన్, సింథటిక్ దారాలు పక్షులకు, పర్యావరణానికి, మనుషులకు హాని చేస్తాయి. జాతీయ హరిత ట్రైబ్యునల్ ఆదేశాలను అనుసరించి రాష్ట్రంలో చైనా మాంజా వినియోగాన్ని పూర్తిగా నిషేధించడం జరిగింది ,ఈ యొక్క చైనా మాంజా ను నిల్వచేసిన, రవాణా చేసిన చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నా. సెక్షన్ 223,125 బీన్స్ మరియు సెక్షన్ 5 ఽ 15 ఆఫ్ ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్ కింద కేసులు నమోదు చేయడం జరుగుతుంది. ఈ యొక్క చైనా మాంజా ను ఎవరైనా తయారు చేసిన లేదా అమ్మినా, రవాణా చేసినా సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ లకు గాని డయల్ 100 ఫోన్ చేసి సంఘటన వివరాలు తెలపాలి.




# ఏకాగ్రత సమిష్టి కృషితోనే గెలుపుకు నాంది

## ఈరోజు ఓటమి రేపు గెలుపుకు బాట కావాలి
## సర్పంచ్ కృష్ణ కాంగ్రెస్ నాయకులు నగేష్



నారాయణఖేడ్ జనవరి 10 (ప్రజా జ్యోతి ) సంగారెడ్డి జిల్లా మనూరు మండలం మాయి కోడ్ గ్రామం లో సర్పంచ్ కర్ణం కృష్ణ ఆధ్వర్యంలో ఫ్రెండ్స్ క్రికెట్ టోర్నమెంట్ శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ యూత్ నాయకులు బీరంధర్ నగేష్ , దాతలు,సహస్ర దేవలపర్స్ శంకర్, ద్వితీయ బహుమతి ఎస్సై దేవలపర్స్ శివ శంకర్, మాజీ సర్పంచ్ అనిత సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగ గ్రామ సర్పంచ్ కరణం కృష్ణ, కాంగ్రెస్ యువజన నాయకులు బీరందర్ నగేష్ సంయుక్తంగా మాట్లాడుతూ...,..ఏకాగ్రత సమిష్టి కృషితోనే విజయ లభిస్తాయని, ఈరోజు ఓటమి రేపు గెలుపుకు నాంది కావాలన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమి చెందిన క్రీడాకారులు నిరుత్సాహానికి గురికాకుండా గెలుపొందేందుకు కృషి చేయాలని తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతాయని అన్నారు. విజేతలకు బహుమతులను అందజేసిన సర్పంచ్ కర్ణం కృష్ణ, కాంగ్రెస్ యూత్ నాయకులు బీరందర్ నగేష్, మాజీ సర్పంచ్ అనిత సుధాకర్, రిపోర్టర్ శివ శంకర్,దాత శంకర్ చేతుల మీద విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమం టోర్నమెంట్ ని విజయవంతంగా ఆర్గనైజేషన్ టీం సభ్యులందరికి అభినందనలు తెలిపారు. .ఈ కార్యక్రమం లోగ్రామ పెద్దలు యుత నాయకులు,క్రికెట్ క్రీడాకారులు తదితయులు పాల్గొన్నారు.

## ఎస్ జి ఎఫ్ ఫుట్బాల్ జాతీయ క్రీడలకు అక్షయ్ రతన్ ఎంపిక,,,

### స్థానిక యువజ్యోతి ఫుట్బాల్ అకాడమీ నుండి జాతీయ స్థాయి వరకు

### గత పది సంవత్సరాలుగా ఫుట్బాల్ ఆడుతున్న అక్షర రతన్ బన్ను, హర్యానా రాష్ట్రానికి బయలుదేరిన బన్ను,

### తెలంగాణకు మంచి పేరు తేవాలని కోరుతున్న స్థానిక క్రీడాభిమానులు,,,



ప్రజా జ్యోతి రామయంపేట్ జనవరి10 గత 15 సంవత్సరాలుగా స్థానిక రామాయంపేట పట్టణంలో యువ జ్యోతి ఫుట్బాల్ అకాడమీ ఆధ్వర్యంలో ఎందరో ఫుట్బాల్ క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో జాతీయస్థాయిలో జరిగింది రాష్ట్ర ఫుట్బాల్ అసోసియేషన్ క్రీడల్లో శరత్చంద్ర కైరం కొండ ఆడడం జరిగింది.అక్షయ రతన్ బన్ను రెండు రాష్ట్రస్థాయిలో ఆడిన అనుభవంతో గత నెలలో జరిగిన ఎస్ జి ఎఫ్ ఫుట్బాల్ పోటీలలో మెదక్ జిల్లా నుంచి ఒకే ఒక్కడు ఎన్నికల కావడం జరిగింది. ప్రస్తుతం నల్గొండలో శిక్షణ శిబిరం లో శిక్షణ పొంది హర్యానాలో జరగనున్న స్కూల్ ఫెడరేషన్ ఫుట్బాల్ క్రీడల్లో ప్రాతినిథ్యం వహిస్తాడు యువ జ్యోతి ఫుట్బాల్ అకాడమీ కోనేటర్ కోచ్ సత్యనారాయణ. మెదక్ ఫుట్బాల్ అసోసియేషన్ నాగరాజు. క్రీడాకారుడు శిక్షకుడైన వినయ్.మెదక్ అసోసియేషన్ ప్రశాంత్ దిను అక్షయ రతన్ ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## అందరికీ సన్నబియ్యం ప్రజా ప్రభుత్వం తోనే సాధ్యం కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున్ పాటిల్

నారాయణఖేడ్ జనవరి 10 (ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా మనూర్ మండలంలోని తొర్నల్ గ్రామంలో రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లికార్జున్ పాటలు మాట్లాడుతూ..... పేదలు కడుపునిండా బువ్వ తినాలని సంకల్పంతో సన్న బియ్యం కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. అందరికీ సన్నబియ్యం ప్రజా ప్రభుత్వం తోనే సాధ్యం అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం లోనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. పేద ప్రజలకు అసైన్మెంట్ భూములు అందించిన ఘనత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ కి ఎప్పటికీ గుర్తు చేసుకుంటారన్నారు. బ్యాంకులను జాతీయం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. పేదలంటేనే కాంగ్రెస్ కాంగ్రెస్ అంటేనే పేదలు అనే ముద్ర ప్రజల హృదయాల్లో చోటు దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అంబో జీ, డీలర్ జగ్గప్ప దొర, రాహుల్ పటేల్, కేకే నర్సింలు, హపేజ్ తదితరులు పాల్గొన్నారు.



# మైనంపల్లికి జననిరాజనం





మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి) జనవరి 10: నా గొంతులో ప్రాణం ఉన్నంతవరకు నా జీవితం ప్రజా సేవకే అంకితం అని మెదక్ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర నాయకులు మైనంపల్లి హన్మంతరావు స్పష్టం చేశారు. శనివారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు 60వ జన్మదినం సందర్భంగా అయన స్వగ్రామయినా కోర్వి పల్లి లో జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా మనోహరాబాద్ నుండి కోర్వి పల్లి వరకు భారీ బైక్, కార్ల తో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో భాగంగా హన్మంతరావు బంగారు మైసమ్మ ఆలయం, కోర్వి పల్లి దుర్గా మాత ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సర్వ మాత ప్రార్థనలు అనంతరం పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన భారీ కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ నాగొంతులో ప్రాణం ఉన్నంతవరకు ప్రజా సేవ చేస్తానని సభాముఖంగా పేర్కొన్నారు. ప్రతి ఏడు ఏదో ఒక దేవాలయం లో నా జన్మదిన వేడుకలు నిర్వహించుకున్నట్లు కానీ నా కుమారుడు మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు ఈ సారి మన స్వగ్రామం లో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరగా ఈ ఏడు ఇక్కడ మీ అందరి సమక్షంలో జరుపుకోవడం సంతోషం గా ఉందన్నారు.అందరు హాజరై నా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మాజీ కౌన్సిలర్ అరుణార్తి వెంకట రమణ, సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి,జిల్లా సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరుశురాం గౌడ్,జిల్లా నాయకులు ఉప్పల రాజేష్, బొజ్జ పవన్, రాగి అశోక్, తోడుపు నూరి శివరామ కృష్ణ, చంద్ర బోస్ తో పాటు వివిధ మండలాల అధ్యక్షులు, సర్పంచ్ లు, కార్యకర్తలు ఉన్నారు.

# మంచి మనసున్న మనిషి హన్మశీతన్న

**అట్టహాసంగా మైనంపల్లి హన్మంతరావు జన్మదిన వేడుకలు**

**2 వేల బైకులు భారీ ర్యాలితో వేడుకలకు వెల్లిన అరుణార్తి వెంకటరమణ**

**చిరువ్యాపారస్థులకు చేయూతగా 50 ఎండకు తట్టుకునే గొడుగుల పంపిని**

**మైనంపల్లి హన్మంతరావు స్వగ్రామమంలో అట్టహాసంగా వేడుకలు**



మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి) 10 జనవరి : మెదక్ మరియు మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు వెడుకలు అయన స్వగ్రామ మైనా చిన్న శంకరంపేట మండలం కొర్విపల్లి లో శనివారం బారీగా అట్టహాసంగా జరిగాయి.మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ నాయకులు అరుణార్తి వెంకటరమణ అద్వర్యంలో 2 వేల బైకులతో ద్యాన్ చంద్ విగ్రహం నుండి ర్యాలిగా వేడుకలకు బారి సంఖ్యలో యువకులు కార్యకర్తలు అరుణార్తి వెంకట్ రమణ వెంట బైక్ పై కొర్విపల్లి గ్రామానికీ తరలి వెల్లారు. హన్మంతరావు జిందాబాద్ హ్యాపీ బర్త్డే హన్మంతన్న అంటున్న నినాదాలు హోరెత్తాయి.ఉదయమ్ 9 గంటల నుండే బారి సంఖ్యలో జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు గ్రామాలనుండి మైనంపల్లి హన్మంతరావు అభిమానులు కాంగ్రెస్ కార్యకర్తలు అరుణార్తి వెంకటరమణ అధ్వర్యంలో కొర్విపల్లి గ్రామానికి తరలి వెళ్ళారు.అంతకు ముందు మెదక్ పట్టణంలో పలు కార్యక్రమాల వెంట చిరు వ్యాపారాలు చేసుకునే వారికి ఎండ తగలకుండా వ్యాపారం చేసుకోవడానికీ వీలుగా పెద్ద గొడుగులు 50 లు మండి చిరు వ్యాపారస్థులకు అరుణార్తి వెంకటరమణ పంపిణి చేశారు.ఈ సందర్భంగా అరుణార్తి వెంకటరమణ మట్లాడుతు గొప్ప మనసున్న మంచి మనిషి మైనంపల్లి హన్మంతరావు అన్నా అని 30 సంవత్సరాలనుండి మైనంపల్లి స్వచ్ఛంద సేవా సంస్థ పెరుతో అనేక సేవా కార్యక్రమములు నిరంతరము సేవ చేస్తు ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటు ప్రజా సేవలో ఉండే వ్యక్తి హన్మంతన్న అని తేలిపారు.పదవిలో ఉన్నా లేకున్నా ఎప్పుడు ప్రజా సేవలో నీమగ్నమయి ఉండే హన్మంతన్న అంటే తనకు ఎనలేని గౌరవమని తేలిపారు.తను మల్కాజ్గిరి లో సేవలందిస్తు తన కుమారుడైన డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ను మెదక్ ఎమ్మెల్యే గా గెలిపించి మెదక్ జిల్లాపై తనకున్న ప్రేమను చాటాడన్నారు.



## మత్తు పదార్థాల విక్రయాలు, కొనుగోలు చట్టరీత్యా నేరం

వెల్దుర్తి ప్రజాజ్యోతి జనవరి 10 మత్తు పదార్థాల కొనుగోలు, విక్రయాలు చట్టరీత్యా నేరమని మెదక్ స్పెషల్ టీం ప్రత్యేక అధికారి రవీందర్ స్పష్టం చేశారు. వెల్దుర్తిలో స్థానిక పోలీసులతో కలిసి శనివారం పలు దుకాణాల్లో జాగిలాల సహాయంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ,మత్తు పదార్థాల క్రయవిక్రయాలు చట్టరీత్యా నేరమని,చట్టాలను అతిక్రమించి మత్తు పదార్థాల వ్యాపారానికి పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని ప్రత్యేక అధికారి రవీందర్ హెచ్చరించారు. సమాజాన్ని మత్తు పదార్థాల ముప్పు నుంచి కాపాడేందుకు ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఈ తనిఖీలో స్థానిక పోలీసులు, స్పెషల్ టీం పాల్గొన్నారు.

## శ్రీకాంత్ పుట్టిన రోజు వేడుకల్లో బీరందర్ నగేష్

నారాయణఖేడ్ జనవరి 10 (ప్రజా జ్యోతి)మనూర్ మండలం మాయి కోడ్ గ్రామ ఎస్సి కాలనీ లోని టెంపుల్ వద్ద శ్రీకాంత్ పుట్టినరోజు ఘనగా నిర్వహించరు. ఈ కార్యక్రమనికి కాంగ్రెస్ యూత్ నాయకులు ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి తిని పించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. పాల్గొన్న యువకులు శ్రీకాంత్ కు కేక్ తిని పించి అందరు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రజాజ్యోతి క్యాలెండర్ ఆవిష్కరణ

## తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్

తూప్రాన్ ప్రజాజ్యోతి జనవరి 10: తూప్రాన్ డీఎస్పీ కార్యాలయంలో ప్రజా జ్యోతి క్యాలెండర్ ఆవిష్కరణ. తూప్రాన్ మరియు వెల్దుర్తి ఉమ్మడి మండలాల ప్రజాజ్యోతి రిపోర్టర్ సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో డీఎస్పీ నరేందర్ గౌడ్ చేతుల మీదుగా ప్రజా జ్యోతి క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ నరేందర్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే బాధ్యతాయుత పాత్రను ప్రజా జ్యోతి నిర్వహిస్తోందని ప్రశంసించారు. ప్రజా జ్యోతి సేవలు, విలువలను కొనియాడారు. ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, సమాజానికి సత్యమైన సమాచారం అందించడంలో ప్రజా జ్యోతి చేస్తున్న పాత్ర అభినందనీయమని పేర్కొన్నారు. సమాజానికి సత్యమైన, నిష్పక్షపాత



సమాచారం అందించడంలో మీడియా పాత్ర కీలకమని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ప్రజా జ్యోతి దినపత్రిక భేష్

### ప్రజా సమస్యల పోరాటంలో కీలక పాత్ర
### మంచి కథనాలు శీర్షికలతో అలరిస్తున్న దినపత్రిక
### మంచి సక్సెస్ రేట్ తో పత్రికా రంగంలో దూసుకుపోవాలని ఆకాంక్ష
### మెదక్ జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్
### కౌడిపల్లి లో ఘనంగా దినపత్రిక ఆవిష్కరణ

కౌడిపల్లి ప్రజా జ్యోతి జనవరి10 ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ప్రజా జ్యోతి దినపత్రిక పని చేస్తోంది అని మెదక్ జిల్లా సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన కౌడిపల్లిలో ప్రజా జ్యోతి దినపత్రికకు సంబంధించిన క్యాలెండర్లను కృష్ణ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ౹ దశాబ్ద కాలంగా దినపత్రిక దినదినాభివృద్ధి చెందుతూ ప్రజాసమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్తు సమస్య పరిష్కరించడంలో ముఖ్య పాత్రను ప్రజా జ్యోతి దినపత్రిక పోషిస్తుందని అన్నారు. ప్రజా జ్యోతి దినపత్రికలో వస్తున్న పలు శీర్షికలు చదవడానికి ఎంతో ఆసక్తిగా ఉంటాయని తెలిపారు. ప్రజా జ్యోతి దినపత్రిక ద్వారా ఎన్నో ముఖ్యమైన వార్తలు శీర్షికలు ద్వారా ఎంతోమంది విజ్ఞానవంతులవుతున్నారని మంచి సక్సెస్ రేట్ తో పత్రికా రంగంలో దూసుకుపోవాలని ఆయన ఆకాంక్షించారు.



ఈ కార్యక్రమంలో మన తెలంగాణ దినపత్రిక పాత్రికేయులు రవి గౌడ్ నవతెలంగాణ మల్లేష్ ప్రజాపక్షం అన్వర్ నాయకులు కిషోర్ గౌడ్ తమ్మిశెట్టి వెంకటేశ్వరరావు తిరుమలేష్ దర్జీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలతో స్నేహ భావం శారీరక దారుఢ్యం పెంపొందుతుంది

## పైతర సర్పంచ్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు యాబన్నగారి రవితేజ రెడ్డి

కొల్చారం (ప్రజాజ్యోతి), జనవరి 10: క్రీడలతో స్నేహభావం శారీరక దారుఢ్యం పెంపొందుతుందని పైతర సర్పంచ్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు యాబన్న గారి రవితేజ రెడ్డి అన్నారు. మండలంలోని పైతర గ్రామంలో క్రీడా పోటీలను ఉప సర్పంచ్ సుధాకర్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ యాబన్న గారి రవితేజ రెడ్డి మాట్లాడుతూ యువకులంతా ఉత్సాహంతో క్రీడా పోటీల్లో పాల్గొనడం ఆనందదాయకమని అన్నారు.



విజేతలకు ఈ నెల 14న నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు వార్డ్ మెంబర్స్ పోచయ్య, యాదయ్య, భూమేష్, పెంటయ్య, శంకరయ్య మాజీ ఎంపీటీసీలు చంద్రశేఖర్ రెడ్డి, ఆరుట్ల ఎల్లయ్య మాజీ సర్పంచులు మురళి గౌడ్, ఎ ల్లేశం నాలుగు టీముల స్పాన్సర్స్ సోమన్న గారి నరసింహారెడ్డి ఆర్గనైజర్లు క్రికెటర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.